

# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified
aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com
ఫోన్: 0891-2844000

June 2021

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 2 | సంచిక : 24 | పేజీలు : 4


## విశ్వవిద్యాలయ ప్రగతిని విశ్వవ్యాప్తం చేయాలి

### వీసీ ఆచార్యపి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూన్యూస్, జూన్;** ఆంధ్రవిశ్వవిద్యాలయం సాగిస్తున్న ప్రగతికి విశ్వవ్యాప్తం చేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఏయూ ఇంటర్నల్‌క్వాలిటీ ఎష్యూరెన్స్ సెల్(ఐక్యూఏసి) తీర్చిదిద్దిన ప్రత్యేక సంచిక సమాచార్‌ను ఆయన బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో చోటుచేసుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ తీర్చిదిద్దిన ఈ సమాచార సంచిక వర్సిటీ ప్రగతికి అద్దంపడుతోందన్నారు. భవిష్యత్తులో సైతం ఇటువంటి సంచికలు కాలానుగుణంగా తీర్చిదిద్దాలని సూచించారు. సమాచార్ ప్రత్యేక సంచికను ఆన్‌లైన్‌లో సైతం ప్రారంభించారు. సంచికను తీర్చిదిద్దిన ఐక్యూఏసి సమన్వయకర్త ఆచార్య డి.లలిత భాస్కరిని అభినందించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.రమా సుధ తదితరులు పాల్గొన్నారు.

# పేటెంట్‌లు సాధించే దిశగా యువతను ప్రోత్సహించాలి

### మేధస్సే దేశానికి నిజమైన సంపద

### వీసీ ఆచార్యపి.వి.జి.డి ప్రసాద రెడ్డి




**ఏయూన్యూస్, జూన్;** మేధస్సు, ఆవిష్కరణలే దేశానికి నిజమైన సంపదగా నిలుస్తాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం, న్యూ ఢిల్లీకి చెందిన ఐపిటిఎస్ఇ అకాడమి సంయుక్తంగా ఐపి లిటరసీపై నిర్వహించిన వెబినార్‌ను ఆయన శనివారం ఉదయం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పేటెంట్‌లు సాధించే దిశగా యువతను ప్రోత్సహించడం ఎంతో అవసరమన్నారు. వర్సిటీలో ఇంజనీరింగ్‌లో జరిగే పిహెచ్‌డిలు పొందే వారు తప్పనిసరిగా పేటెంట్‌లు సాధించే దిశగా దిశానిర్ధేశం చేస్తామన్నారు. ఏయూలో నెలకొల్పిన ఐపిఆర్ సెంటర్‌కు రూ 10 లక్షలు నిధులు కేటాయించామన్నారు. వీటితో విద్యార్థులను పేటెంట్‌లు సాధించే దిశగా ప్రోత్సహించడం, అవసరమైన ఆర్థిక సహకారాన్ని సైతం అందించడం జరుగుతుందన్నారు. రానున్న విద్యా సంవత్సరం నుంచి ఇంజనీరింగ్ విద్యార్థులకు ఐపిఆర్‌ను ఒక సబ్జెక్టుగా బోధించాలని నిర్ణయించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం మేధో హక్కుల పరిరక్షణ, పేటెంట్‌లు సాధించే దిశగా అవసరమైన ప్రోత్సాహాన్ని కల్పిస్తోందన్నారు. దీనిలో భాగంగా ఏయూను రాష్ట్ర నోడల్ సెంటర్‌గా గుర్తించిందన్నారు.వర్సిటీలో విద్యార్థులను ఆవిష్కర్తలుగా నిలపడానికి ప్రత్యేకంగా ఇంక్యుబేషన్ కేంద్రాన్ని నెలకొల్పడం జరిగిందన్నారు. చైనా పేటెంట్‌లు సాధించడంలో ప్రపంచంలో ముందుందన్నారు. భారత్‌లో ఏడాదికి కేవలం 50 వేల పేటెంట్ దరఖాస్తులు రావడం జరుగుతోందన్నారు. అత్యుత్తమ విద్యాసంస్థలు భారత్‌లో ఉన్నప్పటికీ పేటెంట్‌లు సాధించడంపై వెనకబడిపోవడం సరికాదన్నారు. నూతన సంస్కృతికి నాందిపలకాల్సిన అవసరం ఉందన్నారు.

మేధోహక్కులపై నిరంతరం అవగాహన కల్పించే దిశగా కార్యక్రమాలను రూపకల్పన చేసి నిర్వహించాలని వీసీ ప్రసాద రెడ్డి ఈ సదర్భంగా సూచించారు. ప్రజల్లో మేధో హక్కులపై విస్తృత అవగాహన. జ్ఞానాన్ని పెంపొందిచే ఉద్ధేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తెలిపారు. కార్యక్రమాన్ని యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు. పోస్టర్ ఆవిష్కరణలో ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. నెలరోజుల పాటు ఐపి లిటరసీపై అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విశిష్ట పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. మేధోహక్కులు పొందడంలో సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సృజనాత్మకంగా పనిచేసే యువతను భాగం చేస్తూ పనిచేయాలని సూచించారు. ఏయూ ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం పేటెంట్‌లు సాధించే విధంగా, మేధో హక్కుల పరిరక్షణ, వాణిజ్య పరంగా వీటిని ఉపయోగించుకునే విధానాలను వివరించారు.

సెల్ ఫర్ ఐపిఆర్ ప్రమోషన్ మేనేజ్‌మెంట్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ పర్ల్ షోబ్టి మాట్లాడుతూ భారతీయ ఆవిష్కరణలు, పరిశోధనలు అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గాంచే దిశగా సాగాల్సిన అవసరం ఉందన్నారు. పరిశోధన ప్రగతితో దేశ ఆర్థిక పరిస్థితి ముడిపడి ఉంటుందన్నారు. యువతను యువ పారిశ్రామిక వేత్తలుగా, ఆవిష్కర్తలుగా మలచే దిశగా ఆంధ్రవిశ్వవిద్యాలయం అనుసరిస్తున్న విధానాలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమల నిపుణులు తదితరులు ప్రసంగించారు.



# అంతర్జాతీయ సెమినార్ పోస్టర్ ఆవిష్కరణ

### వీసీ ఆచార్యపి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగా చైతన్య కేంద్రం నిర్వహించనున్న రెండు రోజుల అంతర్జాతీయ సెమిసార్ పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో ఈ రోజు ఆవిష్కరించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏయూ యోగా కేంద్రం ఈ నెల 24,25 తేదీలలో 'డైనమిక్ అప్రోచెస్ టు స్ట్రెంథన్ ఇమ్యూనిటీ–ట్రెడిషనల్ అండ్ మోడరన్ మెథడ్స్' సెమినార్‌ను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఏయూ యోగా కేంద్రం సమాజానికి పూర్తిస్థాయిలో సేవలు అందించాల్సి ఉందన్నారు. నగర ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య ప్రదాయినిగా నిలచే దిశగా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో యోగా కేంద్రం సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు భానుకుమార్, కేంద్రం విభాగాధిపతి ఆచార్య కె.రమేష్ బాబు, డాక్టర్ తులసి రావు, నేచరోపతి నిపుణులు గురునాథ్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఐపి లిటరసీ డ్రైవ్ వెబినార్

ఆంధ్రవిశ్వవిద్యాలయం, న్యూ ఢిల్లీకి చెందిన ఐపిటిఎస్ఇ అకాడమి సంయుక్తంగా శనివారం ఉదయం ఐపి లిటరసీపై వెబినార్‌ను నిర్వహిస్తున్నాయి. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శుక్రవారం ఉదయం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. మేధోహక్కులపై నిరంతరం అవగాహన కల్పించే దిశగా కార్యక్రమాలను రూపకల్పన చేసి నిర్వహించాలని వీసీ ప్రసాద రెడ్డి ఈ సదర్భంగా సూచించారు. ప్రజల్లో మేధో హక్కులపై విస్తృత అవగాహన. జ్ఞానాన్ని పెంపొందిచే ఉద్ధేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తెలిపారు. కార్యక్రమాన్ని యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు. పోస్టర్ ఆవిష్కరణలో ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.నెలరోజుల పాటు ఐపి లిటరసీపై అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.




# రీసెర్చ్ డెవలప్‌మెంట్ డీన్‌గా బసవయ్య

### వీసీ ఆచార్యపి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం రీసెర్చ్ డెవలప్‌మెంట్ విభాగం డీన్‌గా ఆచార్య కె.బసవయ్య నియమితులయ్యారు. బుధవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి నియామక ఉత్తర్వులను బసవయ్య స్వీకరించారు. విశ్వవిద్యాలయం విశిష్ట పరిశోధన ప్రాజెక్టులను సాధించే దిశగా పనిచేయాలని వీసీ ప్రసాద రెడ్డి సూచించారు. పరిశోధనలకు పెద్దపీట వేస్తూ ప్రతిష్టాత్మక పరిశోధనలను నిర్వహించే విధంగా మార్గదర్శనం చేయాలన్నారు. భవిష్యత్తులో ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని పరిశోధనలకు, ఆవిష్కరణలకు కేంద్రంగా నిలపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆచార్య బసవయ్యను పలువురు ఆచార్యులు అభినందించారు.



## విశాఖలో ఫిట్నెస్ పరికరాల తయారీ పరిశ్రమ



విశాఖలో ఫిట్ నెస్ పరికరాల తయారీ, ఎగుమతుల పరిశ్రమను నెలుకొల్పనున్నట్లు సంస్థ చైర్మన్ డాక్టర్ గణపతి రెడ్డి తెలిపాడు. ఈ మేరకు ఆయన ఏయూ వీసీ ఆచార్య పీవీటీడీ ప్రసాద కంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖ కేంద్రంగా కొద్ది ఫిట్ నెస్ పరికరాల ఉత్పత్తి, ఎగుమతుల పరిశ్రమను పూర్తిస్థాయిలో ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతం రెడ్డితో ఇటీవల దీనిపై చర్చించామని, పరిశ్రమ ఏర్పాటుకు విశాఖలో సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి తాము నగరానికి వచ్చినట్టు వివరించారు.

## ఏయూలో ఆర్ఎన్ఎల్ మెడికల్ జెనటిక్స్ ఏర్పాటు



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఆర్ఐఎస్ఎల్ సెంటర్ ఫర్ మెడికల్ జెనిటిక్స్ ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు విశాఖ స్టీల్ ప్లాంట్ (ఆర్ఎన్ఎల్) భారీ విరాళం అందించింది. పర్సిటీలో తొలి విడతగా రూ.32.5 లక్షలు విరాళాన్ని ఏయూ వీసీ ఆచార్య పీవీజీ డిప్రసాద రెడ్డికి, స్టీల్ ప్లాంట్ సిఎండీ సీన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా దుతూ జన్యసమస్యలపై పరిశోధనలకు ఈ కేంద్రం ఉపయుక్తంగా నిలుస్తుం దన్నారు. భవిష్యత్తులో రెండో విడత నిధులను సైతం అందిస్తామన్నారు. వర్సిటీ పరంగా దీనికి సమానమైన నిధులను ఏయూ కేటాయించడం ఎంతో మంచి పరిణామమన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో బోధన, పరిశోధన రంగాలలో కలసి పనిచేయడానికి, నైపుణ్యమంతమైన మానవ వనరులను తీర్చిదిద్దడానికి ఆర్ఎన్ఎల్ సిద్ధంగా ఉందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో రెండు ఆర్ఐఎస్ఎల్ రీసెర్స్ రెయిర్లను అందిస్తామన్నారు. వర్సిటీ వీసీ ఆచార్య పీవితడి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ పరిపాలనా రాజధానిగా నిలుస్తున్న విశాఖకు ఆంధ్రవిశ్వవిద్యాలయం, ఆర్ఎన్ఎల్లు ఎంతో కీలకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ, స్టీల్ ప్లాంటికి చెందిన మరికొందరు అధికారులు పాల్గొన్నారు.

## కృపాకర్ పాల్ మృతి తీరని లోటు



**ఏయూన్యూస్, జూన్;** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఫార్మశీ కళాశాల పూర్వవిద్యార్థి డాక్టర్ కృపాకర్ పాల్ తాడికొండ తికి వర్సిటీ ఉన్నతాధికారులు సంతాపం తెలిపారు. ఆయన మృతి వర్సిటీకి తీరని "లని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జె.డి ప్రసాద రెడ్డి అన్నారు. కృపాకర్ పాల్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కృపాకర్ పాల్ మృతికి వర్సిటీ రెక్టార్ చార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్లు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కారత కాలమానం ప్రకారం 23వ తేదీ రాత్రి అమెరికాలో అనారోగ్యంతో మృతి చెందారు. ఆచార్యునిగా, పరిశోధనకునిగా కృపాకర్ పాల్ సేవలను గుర్తుచేసుకున్నారు. ఫార్మల్ ప్రకాశాలకు తన సొంత నిధులో ప్రశాంత్ మైఖేల్ తాడికొండ భవన్ను నిర్మించి అందించారన్నారు.

# నావికాదళ పరిశోధన ప్రాజెక్టుల్లో ఏయూ భాగస్వామ్యం

### ఏయూను సందర్శించిన వైస్ అడ్మిరల్ శ్రీ కుమార్ నాయర్



**ఏయూన్యూస్, జూన్;** వీసీ ఆచార్యపి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ఆత్మీయ భేటీ నావికాదళ పరశోధన సంబంధ ప్రాజెక్టుల్లో ఆంధ్రవిశ్వవిద్యాలయం భాగస్వామ్యం, సహకారం స్వీకరించే దిశగా డిజిఎన్పి వైస్ అడ్మిరల్ శ్రీ కుమార్ నాయర్ ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డిప్రసాద రెడ్డితో చర్చించారు. సోమవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు సాంకేతిక అంశాలు, పరిశోధన భాగస్వామ్యంపై ఇరువురు చర్చించారు. సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్ రంగాలలో అవసరమైన పరిశోధనలు జరపడానికి, సాంకేతిక బదలాయింపుకు వర్సిటీ భాగస్వామ్యాన్ని ఆహ్వానించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆచార్యులు విస్తృత జ్ఞానాన్ని తమకు అంది దీనిపై సత్వరం స్పందించిన వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి సంబంధిత శాఖాధిపతులతో కలసి డిజిఎన్పి వైస్ అడ్మిరల్ నాయర్తో చర్చించారు. అదే విధంగా లైవ్ ప్రాజెక్టుల్లో ఏయూ విద్యార్థులు పనిచేసే అంశంపై చర్చించారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, యూ పూర్వవిద్యార్థుల సంఘం సంయుక్త కార్యదర్శి సభ్యులు డాక్టర్ కుమార్ రాజ. విభాగాధిపతులు ఆచార్య కె. రమాసుధ, ఆచార్య జి.శరభూషణ రావు, ఆచార్య ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వర్సిటీ 'తరపున శ్రీ కుమార్ నాయర్ను సత్కరించారు.

# యోగా విభాగం సేవలు విస్తృతం చేయాలి

**-భారతీయ యోగ విద్యను విశ్వవ్యాప్తం చేయాలి**

**వీసీ ఆచార్యపి.వి.జి.డి ప్రసాద రెడ్డి**



ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగా విభాగం సేవలు మరింత విస్తృతం చేసే విధంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఆన్లైన్ విధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత విపత్కర పరిస్థితులల్లో ఎదురవుతున్న మానసిక ఒత్తిడిని అధిగమించడానికి యోగా ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందన్నారు. నగరంలోని విభిన్న యోగా కేంద్రాలలో మార్గనిర్దేశం చేస్తూ యోగాను తద్వారా ఆరోగ్య జీవనాన్ని నగరవాసులకు అందిస్తామన్నారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు తదితర విభాగాలకు వేర్వేరు యోగా శిభిరాలు ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. యోగ సాధన అంతర్గత శక్తిని, మనోబలాన్ని పెంపొందిస్తున్నారు. దీని ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు.

వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్ మాట్లాడుతూ వ్యక్తి సంపూర్ణ ఆరోగ్య సంరక్షణకు యోగా ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుదన్నారు. సమ్మిళిత ఆరోగ్య సంరక్షణకు భారతీయ యాగా విధానం మూలమన్నారు. కుటుంబ సభ్యులతో కలసి యోగా సాధన చేయాలన్నారు. జీవితంలో ఆనందాన్ని, ఆరోగ్యన్ని యోగా అందిస్తోందన్నారు. కార్యక్రమంలో యోగా కేంద్రం సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్ యూ భానుకుమార్, విభాగాధిపతి ఆచార్య కె. రమేష్ బాబు తదితరులు ప్రసంగించారు. ఆన్లైన్ విధానంలో యోగాసనాలు సాధన ప్రత్యక్ష ప్రసారం చేశారు. బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు ధ్యానంపై ప్రత్యేక తర్ఫీదు అందించారు.

## వర్సిటీలో పరిశుభ్రతకు ప్రాధాన్యం

### - పచ్చదనం పెంపుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### మీ ఆచార్య పి.వి.బి.డి ప్రసాద రెడ్డి

**ఏయూన్యూస్, జూన్;** ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఏయూలో నిర్వహించిన స్వచ్ఛ వర్సిటీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయ పరిసరాలను, ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వర్సిటీ పారిశుధ్య, సుందరీకణ విభాగం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. వర్సిటీలో పచ్చదనం పెంపొందించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్వీఆర్ గ్రూప్ యునైటెడ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అందించిన మొక్కలను వర్సిటీ ప్రాంగణంలో నాటారు. కార్యక్రమండలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, పారిశుధ్య, సుంద రీక్షణ విభాగం దీవ్ ఆచార్య ఎన్.ఎ.డి పాల్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎన్. హరనాథ్, సిఎస్. మహ్మద్ ఖాన్, ఎన్ఆర్ గ్రూప్ యునైటెడ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్సిటీలో పలు ప్రాంతాలలో రిజిస్ట్రార్ మెక్కలు నాటారు.




## భావ ప్రకటన నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలి



భావ ప్రకటన నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం విద్యార్థులు అలవరచుకోవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఆయన ఏయూ దూరవిద్య కేంద్రం నిర్వహిస్తున్న బిఇడి ద్వితీయ సంవత్సరం తరగతులను ఆన్లైన్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సంబంధమైన పరిజ్ఞానం. కలిగి ఉండటంతో పాటు, ఆంగ్ల భాష నైపుణ్యం కలిగి ఉండాలని సూచించారు. తద్వారా మెరుగైన అవకాశా లను పొందడం సాధ్యపడుతుంద న్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం "ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. నూతన విద్యా విధానం 2020 పూర్తిస్థాయిలో అమలు జరుపుతూ గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియోను పెంపొందించడం. 'లక్ష్యంగా అమ్మ ఒడి, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీనెనవంటి పథకా లను అందిస్తోంద న్నారు. కేంద్రం సంచాలకులు ఆచార్య కె. విశ్వేస్వర రావు మాట్లాడుతూ ఆన్లైన్ బోధన విధానాన్ని తెలియ జేశారు. ఈ తరగతులు 20 రోజుల పాటు జరుపుతామన్నారు. కార్యక్రమం లో కోర్సు సమన్వ యకర్త విజయరత్న, డాక్టర్ మణి వర్మ, డాక్టర్ జయరాం, డాక్టర్ సుందర రావు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యానికి యోగా దోహదం

## ఫ్యాస డీమ్డ్ విశ్వవిద్యాలయం చాన్సలర్ పద్మ, హెచ్ఆర్ నాగేంద్రజీ





**ఏయూన్యూస్, జూన్;** మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి యోగా దోహదకారిగా నిలుస్తుందని బెంగళూరులోని స్వామి వివేకానంద యోగా అనుసంధాన సంస్థానకం) డీమ్డ్ విశ్వవిద్యాలయం చాన్సలర్ పద్మశ్రీ హెచ్.ఆర్ నాగేంద్రజీ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ' డైనమిక్ అప్రోచెస్ టు స్టెంథెన్ ఇమ్యూనిటీ-ట్రెడిషనల్ అండ్ మోదరన్ మెథర్కు ఆయన ముఖ్య అతిథిగా వర్చువల్ విధానంలో హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా డాక్టర్ నాగేంద్రజీ మాట్లాడుతూ నేడు ఒత్తిడితో కూడిన జీవనం ప్రజలు కొనసాగిస్తున్నారని, దీని ప్రభావం వ్యక్తి వ్యాధినిరోధక శక్తిని బలహీనం చేస్తోందన్నారు. మన వ్యాధినిరోధక శక్తిని మరింత బలంగా చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. శరీరంలో తెల్ల రక్తకణాలు రక్షణ వ్యవస్థగా పనిచేస్తున్నా యన్నారు. సహజ సిద్ధ విధానాలలో మన ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడానికి, రోగ నిరోధకతను వృద్ధి చేసుకోవడానికి యోగా ఒక సాధకంగా నిలుస్తోందన్నారు.

దేశీయ పరిశోధనల ప్రగతిని, సామర్థ్యం నేడు ప్రపంచానికి చాటి చెప్పానున్నారు. కోవిడ్ ఫలితంగా ఇది సాధ్యపడిందన్నారు. యోగాలు నాలుగు విభాగాలున్నాయని, జ్ఞానయోగ, భక్తియోగ, రాజయోగ, కర్మయోగలను మిళితం చేస్తూ కామన్ యోగా ప్రోటోకాలు తీర్చిదిద్దామన్నారు. దీనిని నిత్యం సాధన చేయడం వలన ఎన్నో అద్భుతాలను మనం సాధించగల మన్నారు. చికారులకు సైతం ప్రత్యేక యోగా మాడ్యుల్స్ ను తీర్చిదిద్దామన్నారు. యువత, మధ్య వయస్కులను, వృద్ధులకు వేర్వేరు విధాలుగా యోగా అభ్యాసానికి అనువైన పద్ధతులను తీర్చిదిద్దా నున్నారు. కోవిక్ చికిత్స పొందుతున్న వారు సైతం సాధన చేయడానికి అనువుగా అనేక ప్రత్యేక విధానాలను తీర్చిదిద్ది అమలు చేయడం జరుగు తోందని వివరించారు.

దేశంలో 26వేల మంది నుంచి వివరాలు సేకరించామని, యోగ సాధన చేసేవారిలో కోవిదు విరోధించే సామర్థ్యం అధికంగా ఉందని గుర్తించా మన్నారు. సూక్ష్మస్థాయిలో సైతం యోగా పనిచేసే విధానం, ఫలితాలపై అధ్యయనాలు జరుగుతున్నా యన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి. ప్రసాద రెడ్డి మాట్లాడుతూ నిత్య జీవితంలో యోగా భాగం. కావాలన్నారు. కోవిద్ ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంచిందన్నారు. భౌతిక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు యోగా అత్యుత్తమ ఉపకరణంగా నిలుస్తోందన్నారు. సదస్సుకు విభిన్న దేశాల నుంచి 300 మందికిపైగా ప్రతినిధులు హాజరు అవుతున్నా రన్నారు. జపాన్, ఆస్ట్రేలియా, కెనడా, నెదర్లాండ్ తదితర దేశాల నుంచి నిపుణులు ప్రసంగాలు అందించడం శుభ పరిణామమన్నారు. ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ యోగిక్ సైన్సెస్ (యుసెవైఎస్) సంచాలకులు ఆచార్య ఎ.సి పొందే మాట్లాడుతూ సాంప్రదాయ విధానాలు, దేశీయ విజ్ఞానాన్ని సమాజ ఉపయుక్తంగా నిలపాల్సిన అవసరం ఉందన్నారు. మనస్సుపై నియంత్రణ కలిగి ఉండాలని, తద్వారా మానసిక ఆరోగ్యం సాధ్యపడు తుందన్నారు. కార్యక్రమంలో ఏయూ యోగా కేంద్రం సంచాలకులు ఆచార్య ఓ.ఎస్. ఆర్ యు భానుకుమార్, విభాగాధిపతి ఆచార్య కె.రమేష్ బాబు, సదస్సు కర్వీనర్ డాక్టర్ సి.హెచ్ శ్రీ క్రిష్ణ డాక్టర్ తులసీరావు తదితరులు ప్రసంగించారు.

# పరీక్షల విభాగంలో విప్లవాత్మక మార్పులు

**ఏయూన్యూస్, జూన్;** ఆంధ్రా యూనివర్సిటీ పరీక్షల విభాగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని, విద్యార్థులకు సత్వర, సమర్థవంతమైన సేవలు అందించే దిశగా ఇవి నిలుస్తాయని ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డి అన్నారు. ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం, నాలుగో సంవత్సరం ఫలితాలు కేవలం ఐదు రోజుల్లోనే విడుదల కావడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం విద్యార్థులు తమ ఆనందాన్ని ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డితో పంచుకున్నారు. యూనివర్శిటీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఐదు రోజుల్లోనే ఫలితాలు విడుదల కావడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ మార్పును స్వాగతించిన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని మార్పులు ప్రారంభించబడతాయి. విద్యార్థులకు పూర్తిస్థాయి ఉపాధి కల్పనపై దృష్టి సారించామని, యూనివర్సిటీకి పూర్తిస్థాయి ప్లేస్మెంట్ అధికారిని నియమిస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి ఉన్నత విద్యపై ఎంతో ఆసక్తి, ప్రత్యేక శ్రద్ధ ఉందన్నారు. దీని ప్రకారం యూనివర్సిటీ ఉన్నత విద్యలో సంస్కరణలు చేపడుతూ విద్యార్థులకు ఉపయోగపడే నిర్ణయాలను అమలు చేస్తామన్నారు. వర్సిటీలో ఏర్పాటు చేస్తున్న స్టార్టప్ సెల్ ఏయూ విద్యార్థులు తమ ఆలోచనలకు రూపం ఇవ్వాలని సూచించారు. ఇంజినీరింగ్ కళాశాలలో స్టార్టప్ సెల్, మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లు ఏర్పాటు అవుతున్నాయన్నారు. సమీకృత ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో సీట్లు సంఖ్య 120 నుంచి 2:40 గా పెంపుదల చేశామని, సమీకృత బి బి ఏ, ఎంబీఏ సీట్లను సైతం పెంపుదల చేసామన్నారు. వీరికి రానున్న సెమిస్టర్ నుంచి ఒక సబ్జెక్టును విదేశీ ఆచార్యులు పూర్తిస్థాయిలో బోధిస్తారు అన్నారు. క్రెడిట్ బ్యాంక్ విధానం అమలు జరుపుతామని విద్యార్థులు తమకు నచ్చిన సభ్యులకు అభ్యసించే అవకాశం కల్పిస్తామని వీసీ వెల్లడించారు. విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత యూనివర్సిటీని, డిపార్ట్మెంట్ని మరచిపోకుండా విద్యార్థుల సంక్షేమం కోసం యూనివర్సిటీ చేస్తున్న మంచి కార్యక్రమాల గురించి అందరికీ తెలియజేయలన్నారు. విద్యార్థులు పెరిగారు, వృత్తిపరంగా తాను సంపాదించిన జ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించడానికి ప్రయత్నించాలని, కొత్త మరియు సృజనాత్మక ఆలోచనలు చేయడానికి వనరులు అవసరం లేదని గ్రహించాలన్నారు. వినూత్న ఆలోచనలతో విద్యార్థులకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఇంజినీరింగ్ సెమిస్టర్ ఫలితాలు వెలువడే సరికి ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది.



## యుఎస్ఐడిఓ నిపుణుల కమిటీ సభ్యునిగా పురుషోత్తం

### అభినందించిన వీసీ ఆచార్యపి.వి.జి.డి ప్రసాద రెడ్డి



యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (యుఎన్ఐడిఓ) నిపుణుల బృందం సభ్యునిగా ఏయూ డిపిఐఐటి - ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం నియమితుల య్యారు. ఇన్నోవేషన్ చాలెంజ్ ప్రోగ్రాం లో భాగంగా'లో కార్బన్ టెక్నాలజీ డెవలప్మెంట్ '(ఎఫ్ఎల్ఎసిటెడ్) ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలను పరిశీలించే నిపుణుల బృందం సభ్యునిగా డాక్టర్ పురుషోత్తం, సేవలు అందిస్తారు. ఈ సందర్భంగా డాక్టర్ హనుమంతు పురుషోత్తంను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహను అభినందించారు.

## ఆచార్య సంధ్య శ్రీదేవి పదవీవిరమణ

### సత్కరించి అభినందించిన రిజిస్ట్రార్ వి.క్రిష్ణమోహన్



ఆంధ్రవిశ్వవిద్యాలయం కామరె మేనేజ్మెంట్ విభాగం ఆచార్యులు ఎం.సంధ్య శ్రీదేవి బుధవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా విభాగంలో చేసిన కార్యక్రమంలో ఆచార్య సంధ్యా శ్రీదేవి దంపతులను వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధత, విలువలతో వర్సిటీకి విలువైన సేవలను అందించారన్నారు. క్రమశిక్షణతో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఘనత ఆచార్య సంధ్యా శ్రీదేవి సొంతమన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య సి.వి కన్నాజి రావు, ఆచార్య ఎం.ఉమాదేవి, విభాగ ఆచార్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీకి శానిటైజర్లు, మాస్కులు అందించిన విదేశీ విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన వీసీ పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయానికి మాస్కు, శానిటైజర్లు విరాళంగా ఇద్దరు విదేశీ విద్యార్థులు అందజేశారు. వర్సిటీలో ఆంత్రోపాలజీ విభాగం నుంచి పిహెచ్డి చేస్తున్న ట్రాన్ థి లార్డ్స్, బిసిపి చేస్తున్న మోబరకా మహ్మద్ జెడాలు 1500 ఫేస్ మాస్క్ లు, శానిటైజర్లను విశ్వవిద్యాలయానికి విరాళంగా అందించారు. బుధవారం ఉదయం ఏయూ బీసీ ఆచార్య పి.బి.జి.డిప్రసాద రెడ్డిని కార్యాలయంలో కలసి వీటిని అందజేశారు. ఈ సందర్భంగా బీసీ విదేశీ విద్యార్థులు ఇరువురిని అభినందించారు. విశ్వవిద్యాలయం పట్ల వారు చూపిన కృతజ్ఞత ఇతర విద్యార్థులకు స్ఫూర్తిని ఇస్తుందన్నారు. కోవిద్ విపత్తును సమిష్టిగా ఎదుర్కోవాలన్నారు. ప్రతీ వ్యక్తి మాస్క్ ధరించడం, శానిటైజర్ వినియోగించడం, భౌతిక దూరం పాటించడం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి. క్రిష్ణమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వీసీ ప్రత్యేకంగా జ్ఞాపికను బహూకరించి, అభినందించారు.